

ఎన్నాళ్లు.. ఎన్నేళ్లు..?

- నూతన మండలాల ఏర్పాటు మిథ్యేనా
- ముంచుకొస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు
- పోటీకోసం ఉవ్విళ్లూరుతున్న నాయకులు

6



ఖమ్మంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



అంజలి ఘటిస్తున్న ఎంపీ రేణుకాచౌదరి, మేయర్ నీరజ



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సంద్ర, మధు తదితరులు

అన్నకు ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు
- రాజకీయాలకు అతీతంగా నివాళులు

టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఖమ్మం జిల్లాలో శనివారం రాజకీయాలకతీతంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలు, గ్రామాల్లో కూడా వేడుకలు నిర్వహించడంతో పాటు పలుచోట్ల అన్న దానాలు చేశారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు.

వివరాలు : 6లో

లోన్ యాప్ వేధింపులకు యువకుడి బలి

మనస్తాపంతో ఆత్మహత్య



సంతోష్ (ఫైల్)

ఇల్లెందు టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): లోన్‌యాప్ ద్వారా రుణం తీసుకుని తిరిగి చెల్లించే క్రమంలో లోన్ యాప్ యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇల్లెందుని నెం.2 బస్తీకి చెందిన సంతోష్ లోధ్(21) అనే యువకుడు కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. తల్లిదండ్రులు కూడా కూలి పనులే చేస్తారు. సంతోష్ ఆరు నెలల క్రితం ఓ లోన్‌యాప్ ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నాడు. అనంతరం సుమారు రూ. 40వేల వరకు రుణాన్ని చెల్లించాడు. మిగతా డబ్బులు చెల్లించడంలో ఆలస్యం కావడంతో లోన్ యాప్ యాజమాన్యం నిత్యం వేధింపులకు పాల్పడటం, కేసులు పెడతామని బెదిరింపులు చేయడంతో మనస్తాపానికి గురై శనివారం ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. క్రిమిసంహారక మందు కొని తెచ్చుకొని తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మంలోకి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ఇల్లెందు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

మునిసిపాలిటీగా అశ్వారావుపేట

- అధికారికంగా గెజిట్ జారీచేసిన ప్రభుత్వం
- పట్టణాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

అశ్వారావుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట అధికారికంగా మునిసిపాలిటీ హోదా పొందింది. ఈ మేరకు ప్రభుత్వం శనివారం గెజిట్‌ను జారీచేసింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట రింగ్‌రోడ్డు సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు.. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట సర్వతోముఖాభివృద్ధికి తన శక్తి యుక్తులన్నింటినీ వినియోగిస్తానని తెలిపారు. అశ్వారావుపేట మునిసిపాలిటీగా అవతరించేందుకు నిరంతరం కృషి చేశానని, ఆ కృషి ఫలితమే నేడు ప్రభుత్వం అశ్వారావుపేట మునిసిపాలిటీగా గుర్తించి గెజిట్ విడుదల చేసిందన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో మునిసిపాలిటీని ఏర్పాటు చేయాలంటే అనేక ఆటంకాలు ఉంటాయని, తాను అసెంబ్లీలో ఈ విషయాలను ప్రస్తావించి, మునిసిపాలిటీ ఆవశ్యకతను వివరించడం జరిగిందని, తన వినతిని మన్నించి సీఎం గెజిట్ విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరో 15 రోజుల్లోనే అశ్వారావుపేటకు ఎకో సెంటర్ పార్క్‌ను మంజూరు చేయించబోతున్నట్టు ప్రకటించారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదం కలిగించేందుకు గాను దొంతికుంట చెరువును అందమైన పార్క్‌గా అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఇందులో భాగంగానే శనివారం ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలసి దొంతికుంట చెరువును పరిశీలించినట్టు తెలిపారు. సెంట్రల్ లైటింగ్ పనుల్లో ఉన్న చిక్కుముడులను ఒక్కోదానిని విప్పుకుంటూ ముందుకెళుతున్నామని, త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అశ్వారావుపేట, గుర్రాలచెరువు, పేరాయిగూడెం పంచాయతీలను కలిపి అశ్వారావుపేట మునిసిపాలిటీగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, కానూరి మోహనరావు, ప్రమోద్, కేదార్‌నాథ్, ఉపేంద్ర, నార్లపాటి రాములు, నండ్రు రమేష్, ప్రతాప్, శ్రీను, బాబీ, పణికుమార్, బండి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఏదులాపురానికి మహర్దశ

- కొత్త మునిసిపాలిటీని ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ
- ఫలించిన మంత్రి పొంగులేటి కృషి
- 12 గ్రామ పంచాయతీల పరిధిలో ఇక పురపాలన



మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి, స్వర్ణకుమారి

ఖమ్మం రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర శివార్లలోని ఏదులాపురం కేంద్రంగా 12 గ్రామపంచాయతీలను కలుపుతూ ప్రభుత్వం నూతన మునిసిపాలిటీని ఏర్పాటుచేసింది. ఈ మేరకు శనివారం గెజిట్ జారీ అయింది. ఖమ్మం రూరల్ మండలం... మొత్తం 30 గ్రామ పంచాయతీలతో జిల్లాలో అతిపెద్ద మండలంగా ఉంది. ఈ మండల వ్యాప్తంగా జనాభా కూడా లక్షకు పైనే ఉంది. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ప్రధాన గ్రామాలు పెద్ద తండా, ఏదులాపురం, గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల, పోలేపల్లి గ్రామాల్లో కాలనీలు అభివృద్ధి చెంది ఉన్నాయి. దీంతో పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాలతో మునిసిపాలిటీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎప్పటి నుండో ఉంది. ఈ గ్రామాలను 2018లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయగా, ప్రజల ఆందోళనలతో తిరిగి వాటిని గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. కాని నేటి వరకు అక్కడ ఎన్నికలు మాత్రం నిర్వహించలేదు.

కొత్త మునిసిపాలిటీ ఏర్పాటులో మంత్రి పొంగులేటి కీలకంగా వ్యవహరించారు. ప్రజల ఆకాంక్షను పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు పంపించడమే కాకుండా, త్వరితగతిన నిర్ణయం జరిగేటట్టు చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ గెజిట్ జారీ చేయడంతో ఏదులాపురం మునిసిపాలిటీ అధికారికంగా ఉనికిలోకి వచ్చినట్లయింది. ఈ మునిసిపాలిటీకి త్వరలో కమిషనర్‌ను, ప్రత్యేకాధికారిని ప్రభుత్వం నియమించనుంది. మునిసిపాలిటీ పరిధిలో మొత్తం 12 గ్రామ పంచాయతీలు ఉండనున్నాయి. ఏదులాపురం, పెద్దతండా, బారుగుడెం, చిన్నవెంకటగిరి, గొల్లగూడెం, గుదిమళ్ల, గుర్రాలపాడు, మద్దులపల్లి, ముత్తగూడెం, తెల్దారుపల్లి, పల్లెగూడెం పరిదిలోని రెడ్డిపల్లి, పోలేపల్లి పంచాయతీలోని భద్రాద్రి నగర్‌కాలనీ, సాయినగర్ కాలనీ, (మిగతా 6వ పేజీలో)



చర్లలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

అడవుల్లో ఉండి సాధించేదేమీ లేదు..

- అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు వెంటనే లొంగిపోవాలి
- భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు

6



ఖమ్మంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

జైలుకెళ్లే క్యూలో కేసీఆర్ కుటుంబం

- ప్రజలను మభ్యపెట్టేందుకు బీజేపీ ప్రయత్నం
- కేంద్ర మాజీమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

6

- ఖమ్మం జిల్లాలో 30,665.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 43,077 దరఖాస్తులు
- 21నుంచి 24వరకు గ్రామసభల్లో అర్హుల ప్రకటన
- 26న కొత్తకార్డులు అందించేందుకు ముహూర్తం



తీరబోతున్న కల

కొత్త రేషన్ కార్డుల జారీకి సర్వే

ఖమ్మం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 15 సంవత్సరాల తర్వాత రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడంతో కార్డులేని పేదలు, మధ్యతరగతివర్గాలు రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేస్తూ ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం రేషన్‌కార్డుల సర్వే ఉమ్మడిజిల్లాలో ముమ్మరంగా సాగుతోంది. దీంతో ఎన్నో ఏళ్లుగా రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తుదారుల కల నెరవేరబోతుంది. సోమవారంతో ఉమ్మడి జిల్లాలో రేషన్‌కార్డుల సర్వే పూర్తికావడం, ఆతర్వాత గ్రామసభల్లో అర్హుల జాబితాలను ప్రకటించబోతున్నందున సివిల్ సప్లయిస్, రెవెన్యూశాఖ అధికారులు సర్వేలో తలమునకలై ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో రేషన్‌కార్డుల సర్వే సాఫీగా సాగుతోంది. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రేషన్‌కార్డులులేని వారిని గుర్తిస్తున్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ఆధారంగా సర్వే సాగుతోంది. అయితే ఇప్పటి వరకు అధికారికంగా జాబితాలు ప్రకటించలేదు. గ్రామసభల్లోనే జాబితాలను ప్రకటిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు ఇచ్చినా సర్వేలో రావడంలేదని కొన్నిచోట్ల సర్వేబృందాల దృష్టికి తీసుకెళ్తున్నారు. గ్రామసభల్లో కూడా దరఖాస్తులు ఇవ్వాలని వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే సాగుతోంది. ప్రధానంగా గ్రామాల్లో లక్షన్నర, మునిసిపల్ పట్టణాల్లో రూ.2లక్షల ఆదాయం ప్రామాణికంగా రేషన్‌కార్డుదారలును గుర్తిస్తున్నారు. అర్హతల్లో కార్లున్నాయా, భూమి ఎంత ఉందన్న దానిపై ఆరా తీస్తున్నారు. ఖమ్మంజిల్లాలో 30665దరఖాస్తులు ప్రజాపాలనలో రాగా 22,834 అప్రూవల్ చేసి సర్వేచేశారు. 7831 గతంలోనే దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. మ్యుటేషన్ కింద పాతకార్డులనుంచి 10,884 దరఖాస్తులు వచ్చాయి. అందులో 5,066 పరిశీలన చేశారు. 454 తహసీల్దార్లవద్ద పెండింగ్‌లో ఉన్నాయి. 4,963 అప్రూవల్ చేశారు. 401 తిరస్కరించారు. భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో 43,077 దరఖాస్తులురాగా ఇందులో 8,296 గతంలో అప్రూవల్ చేశారు. మిగిలిన దరఖాస్తులు పరిశీలన సాగిస్తున్నారు.

దశాబ్దకాలంపైగా రేషన్‌కార్డు లేకపోవడంతో జిల్లాలో అధికసంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా గ్రామసభల్లో కూడా దరఖాస్తు చేసుకునే సౌలభ్యం కల్పించారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాకు సరిహద్దున ఏపీ, ఛత్తీస్‌గఢ్ ఉండడంతో అటునుంచి కూడా ఖమ్మం జిల్లాకు వలసలు అధికంగా ఉన్నాయి. దీంతో వారు కూడా కార్డులకోసం దరఖాస్తు చేశారు. వీరి ఆస్తిపాస్తుల గుర్తింపు అధికారులకు కష్టతరంగా మారింది. ఏపీలో ఆస్తులుండి ఇక్కడ లేవని చెబుతున్నారు. దీంతో రెవెన్యూ యంత్రాంగం వలస కుటుబబాల వివరాలు ఆరాతీస్తున్నది. ఇందిరమ్మ కమిటీలనుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు.

21నుంచి 24వరకు గ్రామసభలు

ఈనెల 21నుంచి 24వరకు గ్రామసభలలో రేషన్‌కార్డుల అర్హుల జాబితాలను ప్రకటించబోతున్నారు. గ్రామసభల్లో ఆమోదం పొందిన తర్వాతనే వారికి అర్హత పత్రాలు అందించి 26న ప్రతి మండలానికి కొందరికి తెల్లకార్డును అధికారులుప్రజాప్రతినిధులు అందించనున్నారు. ఇందుకు అధికారయంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. తెల్లరేషన్‌కార్డుతోనే బహుళ ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరనున్నాయి. దీంతో ఎక్కువమంది రేషన్‌కార్డుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెల్లరేషన్‌కార్డులతో ఆరోగ్యశ్రీతోపాటు పింఛన్లు, ఫీజు రీయింబర్సుమెంట్ ఇతర సంక్షేమపథకాలు ముడిపడి ఉన్నాయి.



పంతంగి కృష్ణారావు, సీత (ఫైల్)

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక..

- చెరువులో దూకి దంపతుల ఆత్మహత్య
- సత్తుపల్లి మండలం బుగ్గపాడులో ఘటన

సత్తుపల్లిరూరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): దాదాపు నాలుగు దశాబ్దాల పాటు కొనసాగిన వారి వివాహ బంధంలో ఎన్ని ఒడిదుడుకులకు ఎదురైనా... ఆ దంపతులు కనీపెంచిన కుమార్తెలకు ఒక్కటై వివాహం జరిపించారు. అలా కొన్నేళ్ల సంతోషంగా గడిపిన ఆ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తోడయ్యాయి. ఇన్నేళ్లపాటు ఒక్కటిగా సాగిన ఆ దంపతులు మృత్యువులోనూ వీడకూడదనుకున్నారు. ఇద్దరూ కలిసి ఆత్మహత్యకు చేసుకున్నారు. కొన్నేళ్లగా ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న ఆ దంపతులు క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు చెల్లించకపోవడంతో పాటు బతుకుదెరువు కోసం కొనుగోలు చేసిన ఆటో సైతం మరమ్మతులకు గురై నెలానెలా ఈఎంఐలు చెల్లించకలేకపోయిన ఆ దంపతులు బతుకుపై ఆశ వదిలి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పంతంగి కృష్ణారావు (55), సీత (53) ఏడాది క్రితం సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో అద్దె ఇంటి (మిగతా 6వ పేజీలో)

డబుల్ రిజిస్ట్రేషన్లలో ట్విస్టు

- ఐదు ప్లాట్ల రిజిస్ట్రేషన్లు రద్దు చేసుకుంటామన్న డెవలపర్స్
- ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌కు లిఖితపూర్వక లేఖ

వివరాలు : 7లో

చనిపోతూ వెలుగునిచ్చాడు..

- మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్
- ఐదుగురికి ఉపయోగపడిన అవయవాలు

వివరాలు : 6లో



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పీవో

సెల్ఫీలు జిగేల్‌మనాలి

- సందర్శకులను ఆకట్టుకోవాలి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

భద్రాచలం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకులకు రాత్రిపూట విద్యుత్తు కాంతులతో వెడజల్లేలా ముఖ్యంగా పర్యాటకులు సెల్ఫీలు దిగే చోట తప్పనిసరిగా ఫోకస్ లైట్లు అమర్చాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. గిరిజన మ్యూజియం సందర్శించి మ్యూజియంలోని పాతకాలపు గృహలు, ప్రాంగణం చుట్టూ సెల్ఫీ పాయింటు, క్రీడా స్థలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు లైట్లను ఆయన పరిశీలించారు. సందర్శకులు సెల్ఫీలు దిగడానికి పాతకాలపు వస్తువులు చూడటానికి కుతూహలపడతారని, దానికి తగ్గట్టు విద్యుత్తు దీపాలంకరణ ఉండాలన్నారు. మ్యూజియం చుట్టూ మల్టీకలర్ లైట్లు ఏర్పాటు చేయాలని, పిల్లల మైండ్‌సెట్‌కి సంబంధించిన క్రీడల పరికరాలు అమర్చా లని, స్వాగత ద్వారం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పర్యాటకులు తీసుకొని వచ్చే వాహనాలను పార్కింగ్ స్థలంగా తయారు చేయాలని అన్నారు.

వన విహార మండపంలో
రామయ్యకు రాపత్తు సేవ



రాపత్తు సేవ నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి: భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లో భాగంగా శనివారం శ్రీగోకులం వద్ద ఉన్న వన విహార మండపంలో స్వామి వారికి రాపత్తు సేవ నిర్వహించారు. ఆలయం నుంచి స్వామి వారిని బి.హరిశ్చంద్రనాయక్ దంపతులు భాజభజం త్రీలు, మేళతాళాల మధ్య తీసుకొచ్చారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు అమరవాది గోపాలాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మధుసూదనాచార్యులు, అర్చకులు అమరవాది శ్రీకాంతాచార్యులు పాల్గొన్నారు.

6న పదో మాస్టర్స్ రాష్ట్రస్థాయి
బ్యాడ్మింటన్ టోర్నమెంట్

చుంచుపల్లి, జనవరి18 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 6న పదో మాస్టర్స్ స్టేట్ లెవెల్ బ్యా డ్మింటన్ టోర్నమెంట్ కొత్తగూడెం వేదికగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని సిం గరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ శనివారం అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్‌బస్తీలో గల బ్యాడ్మింటన్ క్లబ్ నందు నాలుగు రోజుల పా టు ని ర్వహించే గుజ్జుల సుధాకర్‌రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ పోటీల జెర్సీలను, కరపత్రాల ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో ఈ టోర్నమెంట్స్ నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ని ర్వాహకుల ను అభినందించారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.సావిత్రి, ట్రెజరర్ కె.రమేష్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు రాజకుమార్, ఎస్.శ్రీనివాస్, హసన్, సుధాకర్, మహ్మద్ అస్లం, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, బ్యాడ్మింటన్ క్లబ్ సీఈవో విక్రమ్ జయసింహ, పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



సత్తుపల్లిలో పరీక్షలను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

కూసుమంచి/కొత్తగూడెం అర్బన్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కూసుమంచి మండలం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 సంవత్సరానికిగాను ఆరోతరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఇరు జిల్లాల్లో మొత్తం 3,213 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,625 మంది పరీక్షలకు హాజరయ్యారు. 588 మంది గైర్హాజరయ్యారని జిల్లా అబ్జర్వర్, విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,486మంది విద్యార్థులకు గాను 1195మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్. మాధవరావు సందర్శించారు.



ఎన్నాళ్లు..ఎన్నేళ్లు..?

- నూతన మండలాల ఏర్పాటు మిథ్యేనా
- ముంచుకొస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు
- ఎన్నికల్లో పోటీకోసం ఉవ్విళ్లూరుతున్న నాయకులు
- అవకాశం కోల్పోతామేమోనని ఆందోళన
- గతంలో కొమరారం, బోడు మండలాల ఏర్పాటుకు ఎన్నికల హామీ
- ప్రతికూలత వస్తుందేమోనని కాంగ్రెస్ నాయకుల ఆందోళన

ఇల్లెందు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): భౌగోళికంగా అతిపెద్ద వైన ఇల్లెందు టేకులపల్లి మండలాలను విభజించి రెండు నూతన మండలాలు ఏర్పాటు చేయాలనే ఆకాంక్షను పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడేళ్లుగా ఇల్లెందు మండలంలో కోమరారం, టేకులపల్లి మండలంలో బోడు గ్రామాల కేంద్రాలుగా రెండు నూతన మండలాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అసెంబ్లీ లోకసభ ఎన్నికల్లో రెండు నూతన మండలాలు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అమలు కాని హామీ..

వివిధ రాజకీయ పార్టీలు నూతన మండలాలు ఏర్పాటు చేయాలని నిరాహార దీక్షలు, ఆందోళనలు కూడా గతంలో నిర్వహించాయి. గత ఏడాది కోమారారం నుంచి మండలం ఏర్పాటు చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు సైతం రెండు నూతన మండలాలు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ నేటి వరకు కార్యరూపం దాల్చలేదు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బోడు, కోమరారం మండలాలు ఏర్పాటు తథ్యమని భావించారు. ఇటీవలనే ప్రభుత్వం జిల్లాలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను కలిపి కొత్తగూడం మునిసిపల్ కార్పొరేషన్‌తో పాటు వివిధ జిల్లాల్లో నూతనంగా కొత్త మండలాలు ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇల్లెందు నియోజకవర్గంలో గిరిజన గ్రామాల్లో ప్రజలు మండల కేంద్రాలకు చేరుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. 2021లో శాసనసభలో సైతం నూతన మండలాలు ఏర్పాటు కోసం చర్చ జరిగింది. గత ప్రభుత్వ ఆదేశాలతో నూతన మండలాల భౌగోళిక అంశాలతో జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపాదనలు మ్యాపులు తయారు చేసి పంపారు. కానీ మండలాల ఏర్పాటు మాత్రం జరగలేదు.

ఎంతో ప్రయాస

టేకులపల్లి మండలంలో 36 గ్రామ పంచాయతీలు ఉండగా, ఇల్లెందు మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అనేక గ్రామాల నుంచి మండల కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజలకు రహదారి. రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొదలుకొని వివిధ ధ్రువీకరణ పత్రాలు పొందడానికి సుదూరంగా ఉన్న ఇల్లెందు, టేకులపల్లి మండల కేంద్రాలకు చేరుకోవడానికి అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

కాంగ్రెస్ నాయకుల్లో గుబులు...

తమ పార్టీకి ఓట్లు వేస్తే ఎమ్మెల్యేగా కోరం కనకయ్యను గెలిపిస్తే బోడు, కోమరారం కేంద్రాలుగా రెండు నూతన మండలాలు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చిన అధికార పార్టీ నాయకుల కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాలుగా మారతాయని భావిస్తున్నారు. కోమరారంలో ఆందోళనల తరుణంలో స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే కోరం కనకయ్య సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన పిదప ఆయన ప్రభుత్వం దృష్టికి నూతన మండలాల ఏర్పాటు గురించి తీసుకెళ్లినప్పటికీ నేటికీ బోడు, కోమరారాం మండలాల నోటిఫికేషన్ వెలువడలేదు. ఫలితంగా రెండు మండలాల్లో మారుమూల గ్రామాల్లో ప్రతికూల ప్రభావం పడుతుందని నాయకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొమరారాం, బోడు నూతన మండలాల ఏర్పాటు అంశాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు మండలాల్లో ప్రజలను ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు

చేజారుతున్న స్థానిక ఎన్నికలు...

త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండటంతో నూతన మండలాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే నూతన మండలాలు ఏర్పాటు జరిగితే పలువురు రాజకీయ నాయకులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలుగా ఎన్నికయ్యే అవకాశాలు ఉంటాయి. మరికొందరు వివిధ రాజకీయ పార్టీల నాయకులుగా ఎదిగే అవకాశం లభిస్తుందని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశాలు కోల్పోతున్నామన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కొమరారం గ్రామం

ఒక మరణం.. ఐదుగురికి జీవితం

కూసుమంచి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తాను చనిపోతూ పలువురికి అవయవదానం చేశాడు ఓ యువకుడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్ కావడంతో అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసంఘటన కూసుమంచి మండలం చేగొమ్మలో చోటుచేసుకుంది. చేగొమ్మ గ్రామానికి చెందిన బుర్రా మహేష్(22) కూసుమంచి మండలకేంద్రంలో ఎంఎస్ ఫ్లెక్సీ షాపు నడుపుతున్నాడు. ఈనెల 16తేదీన ఉదయం తండ్రితో పాటు పొలంలో పురుగుమందుకొట్టి బైక్‌పై ఇంటికి తిరిగి వస్తున్నారు. మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న మరోబైక్ సడన్‌గా ఓవర్‌టేక్ చేసి ముందుకు వెళ్లి ఆగగా, వెనుక ఉన్న మహేష్ బైక్ కంట్రోల్ కాకపోవడంతో ఎదురుగా ఉన్న బైక్‌ను ఢీకొట్టడంతో కిందపడ్డాడు. ఈఘటనతో మహేష్ తలకు బలమైన గాయాలు కావడంతో ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ డెడ్ అయిందని తీసుకెళ్లాలని శనివారం వైద్యులు ప్రకటించారు. అతడి అవయవాలను దానం చేస్తే మరికొందరిని బతికించినట్లు అవుతుందని వైద్యులు మహేష్ కుటుంబసభ్యులకు వివరించారు. దీంతో వారు ఒప్పుకున్నారు. మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. మృతునికి సంబంధించిన ఇద్దరికి కిడ్నీలు, ఒకరికి లివర్, మరో ఇద్దరికి కళ్లు మొత్తం ఐదుగురికి అవయవదానం చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం సాయంత్రం గ్రామంలో మహేష్ అంత్యక్రియలను నిర్వహించారు.



మహేష్(ఫైల్)

ఆలిండియా సివిల్ సర్వీసెస్
టోర్నీకి దరఖాస్తులు

చుంచుపల్లి, జనవరి18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు భద్రాద్రి జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఈ పోటీలకు ఆసక్తి కలిగిన రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు అర్హులన్నారు. తమ ఒరిజినల్ ఐడి కార్డును, బయోడేటా ఫామ్‌తో పాటు పాస్ పోర్ట్ సైజు ఫొటోతో ఉన్నత అధికారి అనుమతి పత్రంతో జిల్లా యువజన క్రీడల కార్యాలయంలో ఈ నెల 20వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు అందజేయాలని కోరారు.

నిరుద్యోగులకు బేసిక్ ఫౌండేషన్ కోర్సు

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు

చుంచుపల్లి, జనవరి18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్(హైదరాబాద్) ఆధ్వర్యంలో నాలుగు నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును భద్రాద్రి జిల్లాలోని మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అదికారి కె.సంజీవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1, 2, 3, 4, రైల్వే నియామక బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీ వరకు చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇతర పూర్తి వివరాల కొరకు 9553491432, 7013081175 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి జిల్లాలోని ఆరు మైనార్టీస్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో (ఇంగ్లీష్ మీడియం) 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కె.సంజీవరావు శనివారం తెలిపారు. వచ్చే నెల ఫిబ్రవరి 28వ తేదీ చివరి గడువుగా నిర్ణయించామని తెలిపారు.

జైలుకెళ్లే క్యూలో కేసీఆర్ కుటుంబం

- ప్రజాభరోసా రేవంత్‌రెడ్డికే ఉంది
- బీఆర్ఎస్, బీజేపీ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మరు
- కేంద్ర మాజీమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

ఖమ్మం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లేందుకు క్యూ కడుతోందని ఇప్పటికే కేసీఆర్ కుమార్తె జైలుకు వెళ్లి వచ్చారని కేంద్రమాజీమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి పేర్కొన్నారు. బీజేపీ ప్రజలను మభ్యపెడుతుదని చేసేదేమిలేదన్నారు. రాష్ట్ర ప్రజల భరోసా రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. బీజేపీ బీఆర్ఎస్ గోబెల్ ప్రచారాన్ని ప్రజలు నమ్మబోరన్నారు.

శనివారం ఖమ్మం వచ్చిన ఆమె జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అబివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తప్పుడు ప్రచారాలు చెబుతున్నారని, బీజేపీ కూడా అదే విధానం అవలంబిస్తుందని, రాష్ట్ర ప్రజలు వీరి పట్ల విశ్వాసం లేకనే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజలకు నాలుగు సంక్షేమపథకాలు అమలు జరగబోతున్నందున తప్పుడు విమర్శలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై దుష్ప్రచారం సాగిస్తున్నారని వీటిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు.

ఒకేదేశం, ఒకే ఎన్నికలు అనే నినాదంతో బీజేపీ చేస్తున్న ప్రచారంతో దేశ ప్రజలకు ఉపయోగంలేదని, ఒకరాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించలేని కేంద్ర ప్రభుత్వం ఒకేసారి దేశంలో ఎలా ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కండబలం, ధనబలంతో దుష్ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని, అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలకు తెలుసన్నారు. ఒకవైపు అసెంబ్లీ ఎన్నికలు జరగుతుంటే మరోవైపు సీబీఐ, ఈడీలను పంపి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన నిరాడంబరంగా ప్రధాని హోదాలో వ్యవహరించారని గుర్తుచేశారు. కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు రావడం ద్వారా కార్గో సేవలు అందుబాటులోకి వచ్చి రైతులు పండించిన పంటలు ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజ్యసభ సభ్యురాలిగా ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానని, గతంలో తాను జిల్లా అభివృద్ధికి ఎంతో కృషిచేశానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, వెంకటరత్నం, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్‌చౌదరి, పీసీసీ నాయులు శ్రీనివాసరెడ్డి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక..

(5వ పేజీ తరువాయి)

నుంచి వెళ్లి బుగ్గపాడులో రేకుల షెడ్ ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్నారు. ముగ్గురుకు మార్తెలకు గతంలోనే వివాహం చేసిన ఆ దంపతులకు జీవనాధారమైన ఆటో మరమ్మతులకు గురైంది. తీసుకున్న అప్పులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు తోడయ్యాయి. ఈ క్రమంలో దంపతులు ఇద్దరూ శనివారం తెల్లవారుజామున గ్రామంలోని రావిచెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఏదులాపురానికి మహర్దశ

(5వ పేజీ తరువాయి)

నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, వికలాంగుల కాలనీ, రాజీవ్‌గృహకల్ప ప్రాంతాలను ఇందులోకి చేర్చారు. ఈ గ్రామాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం 38,210 మంది ఉండగా, ప్రస్తుతం 58,647 మంది ఉన్నారు. ఓటర్లు 43,974 మంది ఉన్నట్లు ప్రతిపాదనలో పేర్కొన్నారు.

వరంగల్ క్రాస్ రోడ్డులో సంబరాలు...

ఏదులాపురం కేంద్రంగా మునిసిపాలిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతో వరంగల్ క్రాస్‌రోడ్డులో ఆ ప్రాంత ప్రజలు శనివారం రాత్రి టపాసులు కాల్చుతూ, కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జీ దయాకర్ రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు, స్వర్ణకుమారి మాట్లాడుతూ 12 గ్రామ పంచాయతీలతో మునిసిపాలిటీ ఏర్పాటు చేసిన మంత్రి పొంగులేటికి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



వరంగల్ క్రాస్ రోడ్డు వ్యూ

అడవుల్లో ఉండి
సాధించేదేమీ లేదు..

- భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు
- చర్ల స్టేషన్‌లో నక్సల్స్ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం

చర్ల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదర్, భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్, మధు, వెంకటేష్, చంద్రన్న ఇతర మావోయిస్టు పార్టీ నాయకులు లొంగి పోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సూచించారు. శనివారం చర్ల స్టేషన్ ఆవరణలో అజ్ఞాత దళ సభ్యుల కుటుంబీకులతో ఆత్మీయ సమేశనం నిర్వహించారు. చర్ల సీఐ రాజువర్మ అద్యక్షతన జరిగిన కార్యాక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, నక్సల్స్ నియంత్రణను కేంద్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తోందని అన్నారు. గత ఏడాది నుంచి ఇప్పటివరకు తెలంగాణలో మావోయిస్టుల సంఖ్య తగిందన్నారు. చర్ల మండలం నుంచి 36 మంది మావోయిస్టులు ఉండగా వారి సంఖ్య నాలుగు చేరిందన్నారు. ప్రస్తుత పరిస్థుల నేపథ్యంలో తెలంగాణ మావోయిస్టు పార్టీలో కీలకంగా ఉన్న దామోదర్, ఆజాద్, లొంగిపోవాలని సూచించారు. మీకోసం మీకుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారని, అజ్ఞాతంలో ఉండి సాధించేది లేదన్నారు. లొంగిపోతే తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

అనంతరం దళసభ్యుల కుటుంబీకులతో మాట్లాడారు, వారి కుటుంబ పరిస్థిలుతు అడిగి తెలుసుకున్నారు. కుటుంబం కోసమైనా తుపాకులు వీడాలని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వం అడవుల్లో రోడ్లు, మొబైల్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేస్తుందన్నారు. వచ్చే రోజుల్లో మెరుగైన విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. వలస వచ్చిన గిరిజన విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందే లా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా ఎర్రపల్లి గ్రామానికి చెందిన 22 మంది మిలీషియా సభ్యులు ఎస్పీ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులైన వీరు లొంగి పోయారని, అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. వీరి లొంగుబాటుకు దుమ్ముగూడెం సీఐ బి. అశోక్ ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం ప్రతీ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యాక్రమానికి హాజరైన అందిరితో కలిసి ఎస్పీ భోజనాలు చేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఓఎస్డీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్, సీఆర్‌పిఎఫ్ 141 కమాండెంట్ రాజ్‌కుమార్, చర్ల ఎస్ఐ నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజ్

అన్నకు ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు
- రాజకీయాలకు అతీతంగా నివాళులర్పించిన నాయకులు

ఖమ్మం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను ఖమ్మంజిల్లాలో శనివారం రాజకీయాలకతీతంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలు, గ్రామాలో కూడా వర్ధంతి వేడుకలు నిర్వహించడంతో పాటు పలుచోట్ల అన్నదానాలు చేశారు. హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్‌తో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఖమ్మంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి కేంద్రమాజీమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, మేయర్‌పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పూలమాలలువేసి నివాళులర్పించారు.

రేణుకాచౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని రాజ్యసభకు వెళ్లగలిగానని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాతా మధు సూధన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాతా మధుసూదన్, సండ్ర , కొండబాల మాట్లాడుతూ తెలుగుజాతికివన్నె తెచ్చిన మహానేత ఎన్టీఆర్ అని కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పారని, పేదవర్గాల పెన్నిధి అని పేర్కొన్నారు.

టీడీపీ కి చెందిన కేతినేని హరీశ్, కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కరుణాకర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వర్ధంతి వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూ డా పూలమాలల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అల్లిక అంజయ్య తదితరులు పూలమాలలువేసి నివాళులర్పించారు. వైరాలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, సత్తుపల్లిలో ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ నివాళులర్పించారు. మధిరలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.



హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

- ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో రేణుకాచౌదరి

ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎన్ని యుగాలు మారినా.. తరాలు మారినా తెలుగు ప్రజల గుండెల్లో అన్న నందమూరి తారకరామారావు చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కొనియాడారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం నగరంలోని ఆయన విగ్రహానికి ఆమె పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాడు రాజకీయ సంక్షోభంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ నేటి రాజకీయాలకు ఆదర్శప్రాయుడన్నారు.

ఆయన పార్టీలో క్రమశిక్షణ, అంకితభావమే స్ఫూర్తిగా నేడు రాజకీయాల్లో కొనసాగుతున్నానని అన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ కూడా నేటి రాజకీయపార్టీలు ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయని కితాబునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా తెలుగుప్రజలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అధికారాన్ని, రాజ్యాంగాన్ని అతి చేరువ చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన ఎన్నో సంస్కరణలను చేపట్టి అమలుచేసి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కూడు, గూడు కల్పించిన మహానాయకుడని కొనియాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండటానికి చంద్రబాబు చలవే కారణమని వ్యాఖ్యానించారు.

ఖమ్మం నగర మేయర్ నీరజ, మందడపు సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. కిలోరూపాయికే బియ్యం పథకం నేటికీ అమలు అవుతుందని అన్నారు.

అంతకు ముందు ఎన్టీఆర్ భవనం టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మోటారు సైకిళ్ల ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుంది. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎన్టీఆర్‌కు భారతరత్న బిరుదును అందిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్, కన్నేటి పృథ్వి, కూచిపూడి జై, దొడ్డపనేని నర్సింహారావు, నాగండ్ల లక్ష్మణ్, బైరు అప్పారావు, బోయిన వెంకన్న, తాళ్లూరి నారాయణ బోడేపూడి రవి, చింతనిప్పు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిక్కిలినేని నరేందర్, మంజుల తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లో తెలుగుదేశం నాయకులు అన్నదానం నిర్వహించారు. సుమారు 1000 మందికి అన్నదానం నిర్వహించారు.



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

21న 'సివిల్ సర్వీసెస్' క్రీడా పోటీలు

ఖమ్మంస్పోర్ట్స్, జనవరి18(ఆంధ్రజ్యోతి): ఆల్ఇండియా సివిల్ సర్వీసెస్ పోటీల్లో భాగంగా ఈనెల21న నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, పవర్‌లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్‌టెన్నిస్, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్,బెస్ట్‌ఫిజిక్, ఖో-ఖో,యోగా తదితర విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈనెల 23, 24తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని, అక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులు త్వరలో జాతీయ స్థాయిలో జరిగే ఆల్ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నీలో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల20నలోపు పేరు నమోదు చేసుకోవాలని, వారు 21న ఉదయం 9గంటల కల్లా స్టేడియానికి చేరుకోవాలని సూచించారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

ఇఫ్టూ విలీన సదస్సులో జాతీయ అధ్యక్షురాలు అపర్ణ



కొత్తగూడెంటౌన్, జనవరి18 (ఆంధ్రజ్యోతి): కార్మికచట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలకు కార్మికవర్గం సిద్ధం కావాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు అపర్ణ పిలుపునిచ్చారు. శ్రామిక శక్తిని దోచుకుంటున్న దళారీ వ్యవస్థపై ఉద్యమించాలని కోరారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు అనురాధ, కృష్ణ అధ్యక్షత విలీన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ బహుళజాతి కంపెనీల ప్రయోజనాల కోసం పాలకులు ప్రయత్నిస్తు ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికచట్టాలను కాలరాస్తూ శ్రామిక శక్తిని దోచుకునే దళారీ పాలకవిధానాలపై ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. జాతీయ నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించగా అంతర్జాతీయ పరిస్థితులు కార్మికవర్గంపై ప్రభావం అనే అంశంపై ప్రదీప్, పి.ప్రసాద్, పి. శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్. శ్రీనివాస్, సీతారామయ్య, కొప్పు సారంగపాణి, రాసుద్దీన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు కొత్తగూడెంలోని ర్యాలీ నిర్వహించారు.

స్టూడెంట్ కౌన్సిలర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం,జనవరి18(ఆంధ్రజ్యోతి):ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో తాత్కాలిక పద్ధతిపై స్టూడెంట్ కౌన్సిలర్ అవుట్‌సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. అభ్యర్థులు సైకాలజీ లేదా క్లినికల్ సైకాలజీలో పీజీ విద్యార్హత కలిగిన వారు 23వరకు దరఖాస్తులను ఐటీడీఏలోని ప్రాంతీయ సమన్వయ అధికారికి అందజేయాలని, ఖాళీలు, ఇతర వివరాలకు 9704178525లో సంప్రదించాలని కోరారు.

ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడి హఠాన్మరణం



ఖమ్మంస్పోర్ట్స్ జనవరి18(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మాన్యూయేల్ సెల్యూకస్(40) శనివారం ఉదయం హైదరాబాద్ ఓ హాస్పిటల్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం.. వ్యాపార నిమిత్తం ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. జిల్లా ఫుట్‌బాల్ సంఘానికి 8సంవత్సరాలుగా అధ్యక్షుడిగా కొనసాగుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఫుట్‌బాల్ క్రీడను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించాడనే పేరుంది.అంతేకాకుండా రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘంలో ట్రెజరర్‌గా బాధ్యతలు సైతం నిర్వహిస్తున్నాడు.

సాగు నీటికి గ్రీన్‌ఫీల్డ్ అడ్డుకట్ట

- వంతెన నిర్మాణ నేపథ్యంలో నీటి సరఫరా నిలుపుదల
- రైతులకు కనీస సమాచారం లేకుండా పనులు
- వైరా మండలంలో ఎండుతున్న మొక్కజొన్న, మిర్చి పంటలు




నీటిసరఫరాకు అడ్డుకట్ట వేసిన గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులు, కాల్వలో పనులు చేస్తున్న దృశ్యం

వైరా, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వైరా రిజర్వాయర్ కుడికాల్వ ఆయకట్టు రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కుడికాల్వలో నీటి సరఫరాకు గ్రీన్‌ఫీల్డ్‌హైవే వారు మట్టితో అడ్డుకట్ట వేశారు. దాంతో ఈకాల్వ కింద సాగుచేసిన పంటలకు నీరందక రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమవరం గ్రామానికి సమీపంలో కుడికాల్వపై గ్రీన్‌ఫీల్డ్ హైవే వంతెనను నిర్మిస్తోంది. ఇప్పటికే ఓవైపు స్లాబ్‌తో కూడిన వంతెన వేశారు. ఇప్పుడు మరోవైపు వంతెన నిర్మాణం చేపట్టారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేవారు సెంట్రింగ్ పెట్టేందుకు కాల్వలో నీటి సరఫరాను మట్టి కట్టతో నిలిపివేశారు. ఫలితంగా కొద్దిరోజుల నుంచి పంటలకు సాగునీరు లేక ఎండిపోతున్నాయి. మిర్చి 1500, మొక్కజొన్న 600 ఎకరాల్లో సాగు చేశారు. సోమవరం, తాటిపూడి, జింకలగూడెం, కొష్టాల, రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం, గొల్లపూడి, గోవిందాపురం, పాలడుగు తదితర గ్రామాల రైతులు సాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొక్కజొన్న పైరు కంకి దశలో ఉంది. ఇప్పుడు నీరు లేకపోతే పెట్టుబడి పైసా కూడా తిరిగి రాదని, దిగుబడులు దెబ్బతింటాయని అన్నదాతలు చెబుతున్నారు. మాగాణి భూములైనప్పటికీ కొంతమంది రైతులు వరినాట్లు వేయకుండా మొదట పెసర చల్లుకొని ఇప్పుడు మొక్కజొన్న సాగుచేశారు. గింజ పాలుపోసుకునే దశలో నీటి అవసరం ఎంతో ఉంది. మిర్చి పంటలకు కూడా నీరు లేక పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే వంతెన పనులు నిలిపివేసి మట్టి కట్టను తొలగించి సాగునీరు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

సాగునీటిని సరఫరా చేయాలి

వాకదాని వెంకటేశ్వరరావు, రైతు, కొండకొడిమ



గ్రీన్‌ఫీల్డ్ హైవేవారు వేసిన మట్టి కట్టను తొలగించి వెంటనే సాగునీరు సరఫరా చేయాలి. లేకుంటే దాదాపు ఏడున్నర ఎకరాల్లో మొక్కజొన్న, మిర్చి పంటలను నష్టపోతాం. ఐదెకరాల్లో మొక్కజొన్న సంకపాప తరుణంలో ఉంది. ఇప్పుడు నీళ్లు లేకపోతే ఈ పంట నష్టపోతాం. గ్రీన్‌ఫీల్డ్ హైవే వంతెన పనులు తాత్కాలికంగా ఆపివేసి సాగునీరివ్వాలి.

చివరి తడి అవసరం

పుట్టా యాదగిరి, రైతు, కొండకొడిమ



మొక్కజొన్న పంటకు వెంటనే చివరి తడి పెట్టాల్సి ఉంది. ప్రస్తుతం పంట ఉన్న దశలో నీళ్లు లేకపోతే దిగుబడులు తగ్గిపోతాయి. పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు. తీవ్రంగా నష్టపోతాం. నీటి సరఫరా నిలిపివేసే విషయమై తమకు కనీస సమాచారం ఇవ్వలేదు. మీనమేషాలు లెక్కించకుండా వెంటనే నీటిసరఫరా చేసి పంటలను కాపాడాలి.

డబుల్ రిజిస్ట్రేషన్లలో ట్విస్టు

- ఐదుప్లాట్ల రిజిస్ట్రేషన్లు రద్దు చేసుకుంటామన్న డెవలపర్స్



తమకు ఉన్న రిజిస్ట్రేషన్ల ఆధారాలను చూపుతున్న యాజమానులు

వైరా, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): గత ఏడాది డిసెంబరు 28వతేదీన అర్ధరాత్రి వరకు జరిగిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించి బిగ్ ట్విస్టు చోటుచేసుకుంది. ఈ ఘటనలో ప్రభుత్వం సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ బి.రామచంద్రయ్యను సస్పెండ్ చేసింది. అయితే ఐదుడబుల్ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకొని వాటి యజమానులకే చెందేలా వెంచర్‌కు చెందిన వారు ప్రస్తుత సబ్‌రిజిస్ట్రార్ కార్తీక్‌కు లేఖ అందజేశారు. ఎంఎస్ గ్రీన్‌ల్యాండ్ డవలపర్స్‌కు చెందిన మక్కెన రాము పేరుతో లెటర్‌ను ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌కు అందజేశారు. ప్లాట్‌నెంబర్ 6,80,108,134,135కు సంబంధించిన తప్పుడు విక్రయ లావాదేవీలకు సంబంధించిన సమాచారాన్ని తాము అందిస్తున్నామని ఆలెటర్‌లో పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబరు 28న వైరా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్దిష్ట సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేశామని, సరైన ధ్రువీకరణ తర్వాత ప్లాట్‌నెంబర్ 6,80,108,134,135కు సంబంధించిన సేల్ డీడ్ 4420, 4422, 4426 సేల్ లావాదేవీలు తప్పుగా జరిగాయని మా దృష్టికి వచ్చిందని ఆలేఖలో పేర్కొన్నారు. ఇదే విషయమై విక్రయ లావాదేవీల విక్రయదారులకు తెలియజేశామని వారు ఆ విక్రయాలను రద్దుచేయడంలో మాకు సహకరించేందుకు ముందుకొచ్చారని వివరించారు. పర్యవేక్షణ లోపం కారణంగాఈ పొరపాటు జరిగిందన్నారు. ఇదే సమయంలో విల్లాలతో ఉన్న తమ ప్లాట్లను అక్రమంగా డబల్ రిజిస్ట్రేషన్ చేయడంపై ఆప్లాట్ల యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదుచేసేందుకు సిద్ధమైన తరుణంలో 17వతేదీతో ఈ లేఖను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సమర్పించటం విశేషం.

వారిపై చర్యలు తీసుకోవాలి

కొణిజర్ల: తమకు చెందిన విల్లాల ప్లాట్లను అక్రమంగా మరొకరి పేర్లతో రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని సదరు విల్లాల యాజమానులు ఆరోపించారు. శనివారం కొణిజర్ల సమీపంలోని వెంచర్‌లో నిర్మించిన విల్లాల వద్ద బాధిత నాలుగు విల్లాల యాజమానులు మద్దెల నటరాజ్, కోనేరు ప్రసాద్, కుక్కల రాధాకృష్ణ, తుమ్మలపల్లి ప్రవీణ్ విలేకరులతో మాట్లాడారు. అక్రమంగా తెలియకుండా రాత్రికి రాత్రి తమ విల్లాల ప్లాట్లను కూడా రిజిస్టేషన్ చేపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రిజిస్టేషన్‌లపై పోలీస్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

భూగర్భ జలాల నాణ్యతపై అవగాహన



భూగర్భ జలాల నీటినాణ్యతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఖమ్మంకలెక్టరేట్, జనవరి18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ ప్రాంతాల్లో శనివారం భూగర్భ జలాల నాణ్యతపై అవగాహన కల్పించారు. జిల్లాభూగర్భ జలశాఖ అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ జి.విష్ణు, పి.నరేష్ నీటినాణ్యతపై వివరించారు. సంచార నీటినాణ్యత ప్రయోగశాల వాహనం ద్వారా జిల్లాలో రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం కొణిజర్ల, ఏన్కూరు మండలాల్లో 5గ్రామాలలో పర్యటించారు. అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. తుమ్మలపల్లి, గుబ్బగుర్తి, ఏన్కూరు, నాచారం గ్రామాల్లో పర్యటించారు.రాష్రంలో పిజోమీటర్స్ లేని గ్రామాలను ఎంపిక చేసి అక్కడ నీటి నాణ్యతను పరీక్షించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ పొలాల్లోనే నీటి నమూనాలు సేకరించి అక్కడే పరీక్షలు నిర్వహించారు. ఈసంచార ప్రయోగశాల వాహనం ద్వారా జిల్లాలో 25-30 నీటి నమూనాలు సేకరించినట్లు వివరించారు. భూగర్భ జలాలలోని లవణాలు, ఫ్లోరైడ్, నైట్రేట్, ఫిహెచ్, సల్ఫేర్ ఎంత మోతాదులో ఉన్నాయి అనే విషయాలని అక్కడికక్కడే సేకరించి వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉన్నాయా లేవా అనే విషయాన్నీ అక్కడే రైతులకు వివరించారు. లోపాలు ఉన్ననీటికి సలహాలు అందించారు. అధిక ఎరువుల వాడకం వల్ల నష్టాలు, పంట మార్పిడి లాభాలు, వర్షపు నీటిసంరక్షణ పద్ధతులు,ఇంకుడు గుంతల వల్ల లాభాలు, వర్షపు నీటికి ఒడిసిపట్టడం, భూగర్భ జలల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో జె.శిల్పా, జే ఉషశ్రీ,ఎస్ రవికుమార్, బి.శ్రీకాంత్, కె.సుదీప్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

- పోలీసులు, పేదల మధ్య వాగ్వాదం



ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న దృశ్యం



పోలీసులతో ఘర్షణకు దిగిన మహిళలు

దమ్మపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా ఉన్న రెండుగదుల ఇళ్లను కొందరు సంచార పేదలు ఆక్రమించుకోగా పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించే క్రమంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కొందరు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన దమ్మపేట పరిధిలోని మల్లారం కాలనీలో శనివారం జరిగింది. ఈఘటనకు సంబంధించి వివరాల ప్రకారం.. గత ప్రభుత్వంలో పేదలకు రెండవ విడతలో 20 రెండు గదుల నిర్మాణాలను చేపట్టారు. నాలుగు సంవత్సరాలుగా గృహాలు బేస్‌మెంట్ స్థాయిలోనే నిర్మాణాలు నిలిచిపోయాయి. ఈక్రమంలో న్యూడెమక్రసీ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో పేదలు పట్టాలు కట్టి గృహాలను ఆక్రమించుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో ఆక్రమణలు తొలిగించేందుకు చర్యలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది దమ్మపేట ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలిగింపు చర్యలు చేపట్టడంతో, ఆక్రమించుకున్న పేదలు అడ్డుకోవడంతో పోలీసులతో తీవ్రవాగ్వాదం చోటు చేసుకోవడంతోపాటు తోపులాట జరిగింది. దీంతో అందరిని పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో కొందరు వంటిపై డీజిల్ పోసుకోని ఆత్మహత్యయత్నానికి పాల్పడటంతో వారిని అడ్డుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమ నాయకులను మాట్లాడేందుకు రమ్మని స్టేషన్‌లో నిర్భంధించినట్లు మాస్‌లైన్ జిల్లా నాయకుడు రాము ఆరోపించారు.

ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలంటూ నినాదాలు

పోలీసులు ఆక్రమణదారులను పోలీస్ స్టేషన్‌కు తరించే క్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తమ నివాసాల సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

9మందిపై కేసు నమోదు... ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి

మల్లారం కాలనీలో అక్రమంగా నివాసాలను ఆక్రమణలకు పాల్పడంతో ఇన్‌చార్జి తహసీల్దార్ ఆదేశం మేరకు ఆక్రమణలు తొలిగించేందుకు వెళ్లగా తమను దర్భాషలాడారని, తమ విధులకు ఆటంకం కలిగించిన 9మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి తెలిపారు.

రూ.11 లక్షల గంజాయి పట్టివేత

భద్రాచలం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఒడిశా నుంచి ఉత్తరప్రదేశ్‌లోని బాండా జిల్లాకు కారులో అక్రమంగా తరలిస్తున్న 31.06 కేజీల గంజాయిని శనివారం భద్రాచలం సమీపంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. భద్రాచలంలోని చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇన్నోవా కారును అనుమానంతో తనిఖీ చేశారు. అందులో గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించి కారులో ఉన్న అంజనీకుమార్, సంజీవ్‌కుమార్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కారును, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.11 లక్షలు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సీహెచ్ శ్రీనివాసు, హెడ్ కానిస్టేబుల్‌లు ఎంఎ కరీం, కానిస్టేబుల్ సుదీర్, వెంకటేశ్వర్లు, హరీష్ విజయ్ ఆనంద్, హన్మంతు ఉపేందర్‌లు పాల్గొన్నారు.

పరస్పర బది'లీలలు'

317జీవో ఉపాధ్యాయుల బదిలీల్లో చక్రం తిప్పుతున్న కొందరు నేతలు..



కొత్తగూడెం అర్బన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : 2021లో ప్రభుత్వం తెచ్చిన 317 ఉత్తర్వుల్లో ఉపాధ్యాయుల్లో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమైన విషయం విధితమే. భార్య, భర్తలు వేర్వేరుగా విధులు నిర్వహించడం, పిల్లల చదువులు మరోక ప్రాంతాల్లో కొనసాగడం వంటి కారణాలతో ఇబ్బందులు పడుతున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత బదిలీలకు అవకాశం ఇచ్చింది. పరస్పర బదిలీలకు దరఖాస్తులు చేసుకున్నవారికి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ ప్రక్రియ శనివారం ముగిసింది. కానీ బదిలీ కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు శుక్రవారం సాయంత్రం 5గంటల తర్వాత భద్రాద్రి కొత్తగూడెం డీఈవో కార్యాలయానికి చేరాయి. ఈక్రమంలో పరస్పర ఉపాధ్యాయ బదిలీలు ప్రహసనంలా మారాయి. అంతర్ జిల్లా పేరిట బదిలీలు కోరుకునే వారి నుంచి కొందరు డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిసింది.

ఒక్కోక్కరి నుంచి రూ. 3లక్షల నుంచి రూ.10లక్షల వరకు వివిధ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు స్థానికంగా ఉన్నాయి. ఈవిషయంలో సంబంధిత శాఖాధికారులు స్పందన కరువైంది. ప్రస్తుత పర్సపర బదిలీల్లో దరఖాస్తుదారులు ఉత్తర్వు 317 బాధితులై ఉండాలని నిబంధనలు ఉన్నాయి.. డీఎస్సీ 2024 వారికి సర్వీస్ లేకపోవడంతో వీరికి అవకాశం కల్పించలేదు. అయినప్పటికీ వారికి బదిలీలు కల్పిస్తామని చెబుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వినికిడి. గత ప్రభుత్వ హయంలో నష్టపోయిన వారికి తాజాగా ఊరట కలుగుతుందని తొలుత భావించినా... డబ్బుల కోసం కొందరు తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం జిల్లాలో చర్చాంశనీయం అయ్యింది. హైదారాబాద్, ఖమ్మం, లాంటి పట్టణాలకు ఈవిధంగా డిమాండ్ ఉన్న ప్రాంతాలకు వెలకట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈవిధంగా బయట జరిగే వ్యవహారంతో తమకు ఎటువంటి సంబంధాలు లేవని అధికారులు చెబుతున్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

● వెంకటేశ్వరరావు (డివి) పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు



పర్సపర ఉపాధ్యాయ బదిలీలకు ప్రస్తుతం కొందరు వివిధ సంఘాల నేతలు, దళారులు రంగ ప్రవేశం చేశారు. ఉపాధ్యాయులను నేరుగా సంప్రదించి వీరు కోరుకున్న చోటుకు బదిలీ కావాలంటే డబ్బులు ఇస్తే అంతా తామే చూసుకుంటామని చెబుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. పారదర్శకంగా బదిలీలు జరగాలి. 317 జీవోతో నష్టపోయిన వారికి, సొంత జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన ప్రతి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, త్వరితగతిన బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం.

పారదర్శకంగా బదిలీలు చేపడతాం.. వెంకటేశ్వరచారి, డీఈవో

317జీవో బదిలీ కోసం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ మాత్రమే చేస్తున్నాం. ఉపాధ్యాయ బదిలీల్లో డబ్బులు డిమాండ్ చేసిన విషయం మా దృష్టికి రాలేదు. బయట జరిగే వ్యవహారాలతో మాకు ఎలాంటి సంబంధం లేదు.

పారదర్శకంగా 317జీవో ఉపాధ్యాయ బదిలీలు చేపడుతున్నాం.

30 లీటర్ల డీజిల్ అపహరణ

చింతకాని, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పందిళ్లపల్లి రైల్వేస్టేషన్ వద్ద రైల్వే మూడవ లైను నిర్మాణ పనులు జరుగుతుండగా పని ప్రదేశంలో ఉన్నటువంటి నాలుగు గేర్ రాడ్లతో పాటు 30 లీటర్ల డీజిల్‌ను ఈ నెల 15న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. దీంతో రూ. 15 వేల నష్టం వాటిల్లినట్లు వర్క్ సూపర్‌వైజర్ మేడ అప్పలస్వామి శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఆనంద మేలోత్సవాలు ప్రారంభం

ఇల్లెందు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు పట్టణంలోని ఎల్లన్న గ్రౌండ్ ప్రాంగణంలో శనివారం శ్రీ కుసుమహరనాథ 80వ ఆనంద మేలోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ వేడుకలకు తెలంగాణ, ఆంధ్ర, ఒడిస్సా రాష్ట్రాల నుంచి భక్తులుతరలివచ్చారు. ప్రత్యేక సంకీర్తనలతో జరిగిన పూజా కార్యక్రమంలో శ్రీ కుసుమహరనాథ సేవ సమితి అధ్యక్షుడు పుల్లూరుస్వరాజ్ గుప్త జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కుసుమహరనాథ సందేశాలను ఆశయాలను దేశ వ్యాపితంగా ప్రచారం చేస్తూ మానవాళి శ్రేయస్సు కోసం దాన ధర్మాలు చేయాలన్నారు. కుసుమ హరనాద ప్రచార సంస్థ కోశాధికారి హరినాథ్, మహిళల ప్రతినిధి పుల్లూరు జ్యోతి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఆనంద మేళా కార్యక్రమంలో పూజల్లో పాల్గొనే భక్తులకు ఉచిత వసతి భోజన సౌకర్యాలు ఏర్పాట్లు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రచార సంస్థ హైదరాబాద్ అధ్యక్షుడు తోట కరంచంద్, పుల్లూరు సదానందం, రామ్మోహన్ రావు, సురేష్, నవీన్, రవి, జొన్నల ఉపేందర్ నాథ్, పుల్లూరు జ్యోతి, సుజాత, నవ్య శ్రీ , శ్రీజ, ఉమా, రాజశ్రీ, మౌనిక, హిమబిందు, హరిణి, రమ్య దర్ల ఈశ్వర్ తదితరులుపాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కుసుమ హర ప్రముఖులు

'రైతు భరోసా' సర్వేలో వెలుగు చూస్తున్న అవకతవకలు

- రైతు బంధు పేరిట నివాస స్థలాలకు నగదు పంపిణీ



సర్వే చేస్తున్న అధికారులు

మణుగూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మణుగూరు మండలంలో పలు గ్రామాల్లో, పట్టణ పరిసర ప్రాంతాలో జరుగుతున్న రైతు భరోసా సర్వేల్లో గతంలో చోటు చేసుకున్న అవకతవకలు వెలుగు చూస్తున్నాయి. అశోక్‌నగర్, కట్టు మల్లారం ప్రాంతాల్లో శనివారం జరిగిన సర్వేల్లో కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎప్పుడో రైత్వారీ భూములుగా ఉన్న భూములు కాల క్రమేణా నివాస భూములుగా మారిపోయాయి. ఇప్పుడు ఆ భూముల్లో ఇంటి నిర్మాణాలు భవనాల నిర్మాణాలు జరిగి పోయాయి. దాదాపు పదేళ్ల కాలం కూడా దాటి పోయింది. జరుగుతున్న సర్వేల్లో ఇలాంటి భూములు బహిర్గతం అవుతున్నాయి. అయితే అసలు విషయం ఏమిటంటే ఇలాంటి భూములకు గత ఏడాది వరకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాం వరకు రైతు బంధు పథకానికి సంబంధించిన నగదు ఖాతాల్లో జమ అయింది. జరుగుతున్న సర్వేల్లో ఇలాంటి భూములు వివరాలను సేకరించిన అధికారులు ఆయా భూముల యజమానులకు సమాచారం అందించడమే కాకుండా ఇకపై మీకు రైతు భరోసా నగదు మీ ఖాతాలో జమ కాదు తొలగించడం జరుగుతుందని సమాచారం అందిస్తున్నారు. కొందరు స్వచ్ఛందంగా తొలగించాలని చెబుతున్నారని, మరికొందరు అధికారుల హెచ్చరికలు వల్ల తొలగించండి అని పేర్కొంటున్నట్లు సర్వే అధికారులు కొమరం లక్ష్మణ్ రావు, భువనేశ్వరి తెలిపారు. ఇలా కేవలం ఒక్క మణుగూరు మండలంలోనే కాకుండా ప్రతి మండలంలో జిల్లా రైతు బంధు పథక నిధులు నివాస ప్రాంతభూములకు చేరినట్లు తెలుస్తోంది.



నేడు నగరంలో ప్రత్యేక నాటిక

ఖమ్మంసాంస్కృతికం,జనవరి18(ఆంధ్రజ్యోతి):ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 7గంటలకు ప్రత్యేక నాటికను ప్రదర్శించనున్నారు.. దర్శకత్వం, నటన పూర్తిగా స్త్రీలే ఉండటం విశేషం. నెలనెల వెన్నెల సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఈనాటికను ఏర్పాటు చేశారు. విశాఖపట్టణం కళాకారులు సంకల్పం అనే నాటికను ప్రదర్శించనున్నారు. ప్రకృతి వ్యవసాయం ఇతివృత్తంగా ఈనాటిక సాగనుంది. రసాయన వాడకాల దుష్ఫలితాలు, అధిక దిగుబడి సాధించేందుకు అనుసరించాల్సిన సంప్రదాయ పద్ధతులను నాటికగా మార్చారు. సూరమ్మ, అన్నపూర్ణ, లచ్చమ్మ, కాంతం, మంత్రి, పాత్రలలో సంధ్యాప్రియదర్శిని, సీతామహాలక్ష్మి, వరలక్ష్మి, శివజ్యోతి, సుజాత నాటికలో పాత్రలు పోషించనున్నారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	16 రూ.
వంకాయ	38
గుత్తి వంకాయ	40
బీరకాయ	34
పచ్చిమిర్చి	36
కాకరకాయ	38
బెండకాయ	44
పొట్లకాయ	38
దోసకాయ	28-44
చిక్కుడు	58
నాటుచిక్కుడు	90
గోరుచిక్కుడు	38
క్యాబేజీ	24
దొండ	54-60
సొరకాయ	18
క్యారెట్	54
క్యాప్సికం	64
ఆలుగడ్డ	34
ఉల్లిగడ్డ	35-40
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	155
కొత్తిమీర కట్ట	20

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

సినిమా CINEMA

నగరంలో చిత్రాలు..

వినోద:	గేంచేంజర్
శ్రీనివాస:	గేంచేంజర్
సాయిరాం:	గేంచేంజర్
కేపీఎస్:	పుష్ప 2
తిరుమల:	గేంచేంజర్

పోక్సో కేసు నమోదు

ఖమ్మంరూరల్,జనవరి18(ఆంధ్రజ్యోతి): బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో శనివారం పోక్సో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మంరూరల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలిక ఓ ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. శుక్రవారం సాయంత్రం ఆ పాఠశాలకు చెందిన బస్సు డ్రైవర్ జయప్రసాద్‌రావు బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లి, దండ్రులకు తెలియచేసింది. తల్లిదండ్రులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసునమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ భరోసా ఇవ్వాలి

రఘునాథపాలెం, జనవరి18(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ భూమి లేని ప్రతీనిరుపేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ.12వేలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్ నవీన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరమ్మ భరోసా పథకం సర్వేలో లోపాలు జరిగాయని ఆరోపిస్తూ శనివారం రఘునాథపాలెం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు కూచిబూడి నరేశ్, షేక్ రషహీం, భైబు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జారీ నిరంతరం జరుగుతుంది

ఖమ్మంరూరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకుని పేరు రాకపోయిన వారు ఆందోళన చెందవద్దని కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని తహసీల్దార్ రాంప్రసాద్ తెలిపారు. శనివారం తహసీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ రేషన్ కార్డుల సర్వే జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది తమ పేర్లు రాలేదని ఆందోళన చెందుతున్నారు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి కార్డులు అందజేస్తామన్నారు.

సీపీఎం నాయకుడి మృతి

తిరుమలాయపాలెం, జనవరి18(ఆంధ్రజ్యోతి): సీపీఎం పార్టీ మండల నాయకులు , పాపాయిగూడెం గ్రామానికిచెందిన రేపాకుల వెంకన్న (52) ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన సమీపంలో రోడ్డుప్రమాదంలో గాయపడగా ఆయన్ను వైద్యచికిత్స నిమిత్తం ఖమ్మంలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. వెంకన్నకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

తహసీల్దార్‌కు వినతి

తిరుమలాయపాలెం, జనవరి18(ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరుతూ బీఎస్పీ, బీఆర్ఎస్, డీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ పీవీ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో యన్నబోయిన రమేష్, కొమ్ము పుల్లయ్య, సీహెచ్ నాగభూషణం, గంట కృష్ణ, పి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఘనంగా వర్ధంతి
టీడీపీ నాయకుల అన్నదానం
పలు చోట్ల ఎన్టీఆర్ విగ్రహాల ఆవిష్కరణ



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. హర్కారబావి సెంటర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ నాయకుడు కూరపాటి వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్ తదితరులు నివాళులు అర్పించారు. ఖమ్మం కాల్వొడ్డు సమీపంలోని అన్న క్యాంటీన్ వద్ద నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బిలీఫ్ఆస్పత్రి ఎండీ మోడెంపూడి రమాజ్యోతి పాల్గొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో టీడీపీ నాయకులు కేతినేని హరీస్,ఎస్సార్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అధినేత మన్నేటి నాగేశ్వరరావు, బీజేపీజిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు నివాళులర్పించారు. శ్రీనివాస నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని మేయర్ పునుకొల్లు నీరజరామబ్రహ్మం ప్రారంభించారు.ఖమ్మంరూరల్ మండంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, టీడీపీ మండలాధ్యక్షుడు సానబోయిన శ్రీనివాస్‌గౌడ్ నివాళులర్పించారు. నేలకొండపల్లిలో ఆరెకట్ల కొండలరావు, సూరపనేని రామకృష్ణ నివాళులర్పించారు. : నెట్‌వర్క్



కూసుమంచిలో నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు



నేలకొండపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు, అన్నక్యాంటీన్ వద్ద అన్నదానం చేస్తున్న రమాజ్యోతి



కొత్తలింగాలలో అన్నదాన



నివాళులర్పిస్తున్న మన్నేటి నాగేశ్వరరావు





మాట్లాడుతున్న మేయర్ నీరజ, నేలకొండపల్లిలో పులిహోర పంపిణీ



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు,



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేస్తున్న గల్లా



తిరుమలాయపాలెంలో..



నగరంలో సందడి చేసిన రీతూ వర్మ

▸ భీమా జ్యూయలర్స్‌ను ప్రారంభించిన హీరోయిన్

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ కథానాయిక రీతూ వర్మ శనివారం ఖమ్మంలో సందడి చేశారు. వైరా రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భీమా జ్యూయలర్స్ నగల దుకాణాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా వేదిక వద్దకు వెళ్లి అభిమానులకు అభివాదం చేశారు. ఖమ్మం రావటం అభిమానులను కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆమె నగర మేయర్ పునుకొల్లు నీరజ, భీమా జ్యూయలర్స్ ఛైర్మన్ బిందుమాదవ్, ఎండీ అభిషేక్, కార్పొరేటర్ విజయనిర్మలతో కలిసి నగల దుకాణాన్ని దుకాణంలోని వివిధ విభాగాలను ప్రారంభించారు. భీమా జ్యూయలర్స్‌లో విభిన్న మోడళ్లు, వెరైటీ డిజైన్లు తనను ఆకట్టుకున్నాయని రీతూవర్మ అన్నారు. బంగారమే కాక వజ్రాలు, వెండి విభాగాల్లో ఆధునిక మోడళ్లు వినియోగదారులను ఆకట్టుకుంటాయన్నారు. ధరలు సైతం మధ్యతరగతి పేద వర్గాలకు అందుబాటులో ఉన్నాయన్నారు.. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఈ మోడళ్లు తనకు ఎంతగానో నచ్చాయన్నారు. తాను చాలా నగల దుకాణాలను దర్శించినప్పటికీ ఇన్ని వెరైటీలు ఇక్కడే చూశానన్నారు. భీమా జ్యూయలర్స్ ఛైర్మన్ బిందుమాధవ్ మాట్లాడుతూ తమ బ్రాంచ్‌లు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలతోపాటు ఆంధ్రా,తెలంగాణల్లోనూ ఉన్నాయన్నారు. ఎండీ అభిషేక్ మాట్లాడుతూ నగల తయారీలో విశేష అనుభవంతో వినియోగదారులకు అత్యాధునిక మోడళ్లను సరఫరా చేస్తున్నామని చెప్పారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మంకలెక్టరేట్, జనవరి18(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నాలుగు కొత్త సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ అర్హులైన ప్రతీ ఒక్కరికి ఈ పథకాలను అందిస్తామన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అర్హుల ఎంపిక నిరంతరంగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో 1077 కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఫోన్ చేసి కూడా దరఖాస్తులు అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఆందోళన అవసరం లేదని, ఈ పథకాలకు ఎక్కడ డెడ్‌లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ వెల్లడించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

నేలకొండపల్లి,జనవరి18(ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ నూతన పాలకవర్గం శనివారం దేవాలయం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేసింది. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా కనమర్లపూడి రమేష్ సభ్యుడిగా కైలాసపు కోటేశ్వరి, మోర మల్లయ్య, చెరుకు సీతరాములు, కొండబాల రాంబాబు ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకుడు తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరయ్యారు. కొత్త పాలకమండలి భక్తుల విశ్వాసాన్ని చూరగొనేలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓ శ్రీకాంత్, అర్చకుడు తూపురాణి మధుసూధనాచార్యులు, ఏఎంసీ ఛైర్మన్ వెన్నపూసలసీతారాములు, మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, నెల్లూరి భద్రయ్య, రాయపూడి నవీన్, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు: పాలెపు



సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పాలేపు విజయవెంకటరమణ

ఖమ్మంసంక్షేమవిభాగం,జనవరి18(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ నూతన రేషన్‌కార్డులు ఇస్తామని 44వ డివిజన్ కార్పొరేటర్ పాలేపు విజయవెంకటరమణ పేర్కొన్నారు. శనివారం 44వ డివిజన్‌లో నిర్వహించిన రేషన్‌కార్డు సర్వేను కార్పొరేటర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో పేదలందరికీ పథకాలు అందుతాయన్నారు. కుటుంబసర్వే ఆధారంగా ప్రభుత్వం కొత్తరేషన్‌కార్డులు మంజూరు చేస్తోందన్నారు.గతప్రభుత్వంలో ఒక్క రేషన్‌కార్డు మంజూరు చేయలేదని ఆరోపించారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



ఖమ్మంఖానాపురంహవేలి జనవరి 18(ఆంధ్రజ్యోతి): జూనియర్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో నగరంలోని శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సత్తాచాటారు. ఈ వివరాలు విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శర్మ, ఐపిఎల్ ఇన్‌చార్జి రాజశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మహబూబాబాద్‌లో టీయూసీఐ రాష్ట్ర మహాసభలు

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల మున్సిపల్ కార్మికుల రాష్ట్ర ద్వితీయ మహాసభలను ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పేరాల కట్టయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు టీయూసీఐ(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యదర్శి జీ.రామయ్య పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర మహాసభల ప్రచారంలో ఆయన పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 60 వేలమంది మున్సిపల్ కార్మికులు వెట్టిచాకిరికి గురవుతున్నారు. కనీస వేతన చట్టం మేరకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహాసభలను నిర్వహించటం జరుగుతుందన్నారు. మహాసభలకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ముఖ్య అతిధిగా ముఖ్య వక్తలుగా వనమాల కృష్ణ, కే.సూర్యం, పాయం చిన్న చంద్రన్న, కొత్తపల్లి రవి, బిల్లాకంటి సూర్యం, పలువురు నాయకులు హాజరవుతున్నారన్నారు.

అనధికారిక దుకాణాల తొలగింపు

ఖమ్మంసంక్షేమవిభాగం,జనవరి18 (ఆంధ్రజ్యోతి): ప్రజారవాణాకు నిత్య సంకటంగా మారిన ప్రధాన రహదారులు, ఫుట్‌పాతలను ఆక్రమించిన అనుమతి లేని దుకాణాలను ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు తొలగించారు. ఇటీవల కాలంలో ఇల్లెందు క్రాస్ రోడ్డు నుంచి జిల్లా కోర్టు వరకు అక్కడ నుంచి రోటరీనగర్, శ్రీశ్రీనగర్ వరకు అనుమతి లేకుండా వ్యాపారులు దుకాణాలను పోటా పోటీగా ఏర్పాటు చేశారు. ఉద్యోగులు, కార్మికులు తమ కార్యాలయాలకు వెళ్లే సమయంలో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అంతేకాక వాహనాలు తప్పుకునేందుకు కూడా దారి లేని పరిస్థితి నెలకొంది. దీంతో పలువురు ఫిర్యాదులు చేయటంతో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాల మేరకు డీఆర్ఎఫ్ ఇన్‌చార్జ్ బెల్లం రాధిక ఆధ్వర్యంలో శనివారం ఉదయం 5గంటలకే ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. రహదారులు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించిన దుకాణాలను తరలించి రోడ్డును క్లియర్ చేశారు.

మున్నేరు రక్షణ గోడల పనుల పరిశీలన

ఖమ్మంకలెక్టరేట్, జనవరి18(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరం సమీపంలోని మున్నేరుకు ఇరువైపులా నిర్మిస్తున్న రక్షణ గోడల పనులను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఎక్కడెక్కడ ప్రభుత్వ భూమి ఉంది. నిర్మాణాలకు ఇంకా పట్టా భూములు ఎంత అవసరం ఉందని ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు భూసేకరణకు ఎంత అవసరం ఉందనే ప్రాథమిక సమాచారం తెలుసుకున్నారు. ఆమె వెంట ఖమ్మం ఆర్డీవో జి నర్సింహారావు, నీటిపారుదలశాఖ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు,ఈఈఅనన్య, డీఈలు మన్మథరావు, ఉదయ్ ప్రతాప్, ఏఈలుఅరుణకుమారి, మణిదీప్ ఉన్నారు.

25న ఆటకావాలా, పాటకావాలా

ఖమ్మంసాంస్కృతికం,జనవరి18 (ఆంధ్రజ్యోతి): మెగిలి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 25న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆటకావాలా పాటకావాలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈవెంట్స్ నిర్వాహకులు మొగిలి గుణకర్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన చిత్రల్లోని పాటలు, ఆపాటలకు తగిన విధంగా నృత్యకళాకారులు డ్యాన్సులు ప్రదర్శిస్తామన్నారు.చిరంజీవి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

కూసుమంచి, జనవరి18(ఆంధ్రజ్యోతి): గ్రామీణ వైద్యుల సంక్షేమసంఘం కూసుమంచి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేల్పుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా బీ.వెంకటరెడ్డి(జక్కేపల్లి), జక్కేపల్లి), జిల్లా కమిటీ సభ్యులుగా ఇంటూరి నాగరాజు చౌదరి,ఉపాధ్యక్షుడిగా హనుమంతరావు(పాలేరు), ఉపేందర్(కూసుమంచి), వీరభద్రం(జుజ్జులరావుపేట), జీహెచ్.వెంకన్న(నేలపట్ల), వెంకటనారాయణ, రామాచారి(జీళ్లచెరువు), కార్యదర్శులుగా మధు, వీరాస్వామి, అంజయ్య, కోశాధికారులుగా బాబునాయక్, శంకర్, మధు, వెంకన్న,వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

గరికపాటి సోదరులకు మాతృవియోగం

ఖమ్మంరూరల్,జనవరి18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బారుగూడెం లోని శ్రీసిటీ ఛైర్మన్ గరికపాటి వెంకట్రావు, ఆంజనేయ ప్రసాద్ సోదరుల తల్లి గరికపాటి వెంకట్రావమ్మ(80) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు,జిల్లాసహాయకార్యదర్శి దండి సురేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బండి జగదీష్, కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు నివాళులర్పించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంఖానాపురంహవేలి జనవరి18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుస్టడీ సర్కిల్ డైరెక్టర్ జీ.శ్రీలత తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ నెల 2నుంచి ఫిబ్రవరి 9లోగా ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. తరగతులు ఫిబ్రవరి 15 ననుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నాలుగు నెలల శిక్షణ ఉంటుందని, బుక్స్ స్టైఫండ్ అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9573859598, 9441931359 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

గోదాముల్లో బియ్యాన్ని పరిశీలించిన రాయల

రఘునాథపాలెం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రఘునాథపాలెం మండలంలోని ప్రభుత్వ గోదాములను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదాముల్లో నిల్వ ఉన్న సన్న బియ్యాన్ని తనిఖీలు చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం వెంటున్నారు.

స్నేహితుడికి కన్నీటి వీడ్కోలు

కూసుమంచి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): క్రికెట్ ఆడుతూ హఠాత్తుగా కుప్పకూలి చనిపోయిన తవసి విజయ్‌కు స్నేహితులు కన్నీటి వీడ్కోలు పలికారు. శుక్రవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్లీ క్రికెట్ ఆడుతూ గుండెపోటుకు చనిపోవడం తీవ్రంగా కలిచివేసింది. స్నేహంగా మెలిగే విజయ్ తమతో లేడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోయారు.



ఆంధ్రజ్యోతి

● మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ
● వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు, జూలూరుపాడు
● సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి

ZONE
ఆదివారం 19 జనవరి 2025
వైరా-మధిర
8 సత్తుపల్లి
WYRA, MADHIRA, SATHUPALLY

'పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి'

వైరా, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీల్లోని పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ మునిసిపల్ కాంట్రాక్టర్ అవుట్‌సోర్సింగ్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం డిమాండ్ చేశారు. నివారం వైరా మునిసిపల్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిసిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, అప్పటివరకు కనీస వేతనంగా నెలకు రూ.26వేలు చెల్లించాలని కోరారు. ట్రెజరీ ద్వారా ప్రతి నెలా ఒకటోతేదీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆసంమం రాష్ట్ర సహాయ కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, గాదె లక్ష్మీనారాయణ, గారపాటి అశోక్, రాయపూడి శ్రీను, లక్ష్మయ్య, స్వామిదాసు పాల్గొన్నారు.

రేణుకాచౌదరికి సన్మానం



రేణుకాచౌదరిని సన్మానిస్తున్న నాయకులు

వైరా, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీమంత్రి, రాజ్యసభ సభ్యురాలైన రేణుకాచౌదరిని శనివారం ఖమ్మంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో కాల్వ సుజాత అభిమాన సంఘం, సేవాదళ్ నాయకులు గ్రంధి ప్రవీణ్‌కుమార్, తాటికొండ రాము, గొండేల రవికుమార్ శాలువా పూలమాలలతో సన్మానించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు అధిక నిధులు కేటాయించేందుకు రేణుకాచౌదరి చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, సంతోష్, నాగరాజు పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంకు సన్మానం

వేంసూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బదిలీపై చింతకాని మండలానికి వెళ్తున్న ఏపీఎం శ్రీనివాసరావును శనివారం వేంసూరు ఐకేపీ కార్యాలయంలో సిబ్బంది, గ్రామదీపికలు, డ్వాక్రా మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీసీలు ప్రసాద్, భాస్కర్, పాషా, చెన్నారావు, గ్రామదీపికలు పద్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

మధిరటౌన్, జనవరి18(ఆంధ్రజ్యోతి): మధిర పట్టణంలోని ప్రధాన రోడ్డులో ఉన్న ఆక్రమణలను మునిసిపల్ అధికారులు తమ సిబ్బందితో తొలగించే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. మధిరలో రోడ్ల వెంబడి ఉన్న బడ్డీ కొట్లను గత ప్రభుత్వ హయంలో మునిసిపాలిటీ పెద్ద సంఖ్యలో భారీ బందోబస్తుతో తొలగించడమే కాకుండా వారికి ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కూడా కేటాయించారు. ఇటీవల కాలంలో కొందరు వ్యాపారులు తిరిగి రోడ్లపైకి చేరి వ్యాపారాలు చేసుకోవడమే కాకుండా ట్రాఫిక్ కూడా అంతరాయం కలిగిస్తుండడంతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ కుమార్, మేనేజర్ ఉదయ్ కుమార్, టీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంపీవీ వైరస్‌పై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ లలిత

సత్తుపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎంపీవీ వైరస్‌పై మండలంలోని కిష్టారం ఓసీలో శనివారం కార్మికులు, ఉద్యోగులకు డాక్టర్ లలిత అవగాహన కల్పించారు. కరచాలనం చేయవద్దని, మాస్క్ ధరించాలని, ఎక్కడబడితే అక్కడ ఉమ్మివేయవద్దని, వైరస్ స్థితిగతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ రామకృష్ణ, ఇంజనీర్ వీరప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్‌సందీప్, కార్మిక నాయకులు భరణి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

కొణిజర్ల, జనవరి18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామంలో శనివారం ఖమ్మానికి చెందిన మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంకణాల చిన్నబిచ్చాలు, వైరా డివిజన్ సీపీఎం నాయకులు దొడ్డపునేని కృష్ణార్జున్‌రావు, షేక్ అఫ్జల్, మిద్దె రామారావు, అనుమోలు వెంకటేశ్వర్లు, షేక్ సైదా, కంకణాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఇందిరమ్మ గ్రామ కమిటీ విధి విధానాలపై సమీక్ష

కల్లూరు, జనవరి18 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ గ్రామ కమిటీ విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న నాలుగు పథకాలలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి లోపాలు జరుగకుండా ఇందిరమ్మ గ్రామ కమిటీల తరుపున సభ్యులు బాధ్యత వహించాల్సి ఉందని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు, ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు పొన్నూరు వెంటేశ్వరరావు, ఖమ్మంపాటి శ్రీనువాసరావు, యస్‌కె మున్ని తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



వైరాలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



సత్తుపల్లిలో నివాళులర్పిస్తున్న మువ్వా విజయబాబు



కల్లూరులో...



వేంసూర్‌లో..



ఎర్రుపాలెంలో...

ఎన్టీఆర్ 29వ వర్ధంతిని అన్ని మండలాల్లో, పట్టణాలలో టీడీపీ శ్రేణులతో పాటు పలు పార్టీల నాయకులు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామాల్లో ర్యాలీలు చేపట్టారు. వైరాలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, పాలడుగు గ్రామంలో టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్‌లతో పాటు పలువురు నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



బోనకల్ మండలం రాయన్నపేట మండలం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



మధిరరూరల్‌లో..



ఏన్కూర్‌లో..



చింతకానిలో..



పెనుబల్లిలో..

డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వద్దు: ఏఎంవీఐ



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న వైరా ఏఎంవీఐ

తల్లాడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ చేసేటప్పుడు నిర్లక్ష్యంగా ఉండొద్దని వైరా ఏఎంవీఐ ఎం.రవిచందర్ అన్నారు. శనివారం తల్లాడలో ఆటోయూనియన్ సభ్యులతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీటుబెల్టు ధరించాలని సూచించారు. అతివేగం, రెప్పపాటు నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరిగి ప్రాణహాని చోటుచేసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్‌కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

'అర్హులైన అందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి'

బోనకల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇచ్చిన తరువాతనే సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోట రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులతో పాటు సమగ్ర కుల గణన జాబితాలో ఉన్న వారిలో సగం మంది పేర్లు మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేసినట్లు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ పున్నమ్ చందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, నాయకులు జక్కుల రామారావు, ఆకేన పవన్, వంగాల కృష్ణ, జయరాజు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

పాఠశాలలకు ఏ సౌకర్యాలు కావాలి?

» అదనపు కలెక్టర్ శ్రీజ



నారపనేనిపల్లి పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

వైరా, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ విద్యార్థులు వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నారపనేనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ శ్రీజ శనివారం స్వయంగా ఆపాఠశాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తే గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తారని అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో మాట్లాడి నివేదిక ఇవ్వాలని ఆమె అధికారులను ఆదేశించారు. డీఈవో సోమశేఖరశర్మ, ఎంపీడీవో సరస్వతి, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జ్యోత్స్నదేవి, మాజీ సర్పంచ్ శీలం సుజాత పాల్గొన్నారు.

పారదర్శకంగా సాగు భూముల సర్వే పూర్తి చేయాలి



భూముల సర్వేను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

తల్లాడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా సహాయం కోసం పారదర్శకంగా సాగుభూముల సర్వే నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సూచించారు. శనివారం తల్లాడ మండలం రేజర్ల, మిట్టపల్లి గ్రామాల్లో రైతుభరోసా సర్వేను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో ఎండీ.తాజుద్దీన్, ఎంఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.

బోనకల్‌లో..

బోనకల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలో మొత్తం 1,525 మంది కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోగా, కుటుంబంలో అదనపు సభ్యులు కొత్తగా తమకు కార్డులు కావాలని 1,981 మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. బోనకల్‌లో శనివారం తహసీల్దార్ పున్నమ్ చందర్, డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రయ్య, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్‌లు రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతగూడెంలో రైతుభరోసాపై సర్వేను వ్యవసాయ, రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంటా ప్రతాప్, వ్యవసాయ అధికారి ప్రసాదరాజు, గిర్దావర్ భాస్కర్, ఏఈవో హర్షనందిని పాల్గొన్నారు.



చింతగూడెంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

రాజ్యాంగేతర శక్తులు రాజ్యమేలుతున్నట్లు ఉంది

» ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



మాట్లాడుతున్న తాతా మధు

మధిరటౌన్, జనవరి18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సీఎం సోదరులు, మధిరలో భట్టి భార్య, ఖమ్మంలో రెవెన్యూ మంత్రి మేనల్లుడు రాజ్యాంగేతర శక్తులుగా పెత్తనం చెలాయిస్తున్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శించారు. శనివారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ హోదా లేకపోయినా పైముగ్గురికి పోలీస్ ఎస్కార్ట్ ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు బాండ్ పేపర్లు రాసిఇచ్చి, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అమలు చేస్తామని చెప్పి విస్మరించారని అన్నారు. ఎక్కడా కూడా 40శాతం మందికి కూడా రుణమాఫీ కాలేదని, దీనిపై భట్టి స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో బహిరంగచర్చకు తాను సిద్ధం అని సవాలు విసిరారు.

ప్రభుత్వంపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, తాము తిరిగి మళ్లీ వచ్చే అవకాశం లేదని గ్రహించిన కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యే వారి జేబులు నింపుకొనే పనిలో ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలు సీడీఎఫ్ నిధులు అడుగుతుంటే నిధులు లేవుగాని, స్వయంగా మంత్రులే నెలకు రూ.5కోట్ల వరకు పెండింగ్ బిల్లులు తెచ్చుకోమని సలహా ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. అబ్బూరి రామకృష్ణ కుటుంబం 40ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిందని, రెండో సారి కేసీఆర్ సీఎం అయ్యాక గ్రామ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరారని, ఆయన మృతి చెందిన తరువాత ఆత్కూరు సర్కిల్‌కు ఆయన పేరును గ్రామ పంచాయతీ తీర్మానంతో పాటు కలెక్టర్ అనుమతితో పెట్టడం జరిగిందని అన్నారు. అబ్బూరి పేరును తొలగించొచ్చు కానీ. ప్రజల గుండెల్లో నుంచి ఆయనను తొలగించలేరని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సర్కిల్‌కు తిరిగి అబ్బూరి పేరు పెడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఆత్కూరు మాజీ సర్పంచ్ సంధ్యారాణి, బీఆర్ఎస్ పట్టణ, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కనుమూరి వెంకటేశ్వరావు, రావూరి శ్రీను, అరిగె శ్రీను, భాస్కరరెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మొండితోక జయాకర్, వంకాయలపాటి నాగేశ్వరరావు, అప్పారావు తదితరులున్నారు.

కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ



రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్న బెల్లంకొండ వెంకటేశ్వర్లు

ముదిగొండ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బీసీ వెల్ఫేర్ నేలకొండపల్లి ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో న్యూలక్ష్మీపురం గ్రామంలో గౌడ కులస్థులకు కాటమయ్య రక్షణ కవచాలను కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కిట్లు గీత కార్మికుల రక్షణకు దోహదపడతాయని తెలిపారు. 50మంది కల్లుగీత కార్మికులకు రక్షణ కవచాల కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీతా ఎల్జిబెత్, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, ట్రైయినర్స్ ఆలూరి కోటయ్య, నోముల వెంకన్న, నాగేశ్వరరావు, పవన్, శ్రీనివాస్, ఆర్ఐ ప్రసన్నకుమార్, ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, గడ్డం కుమారస్వామి పాల్గొన్నారు.

తాతా మధువి అర్థంలేని ఆరోపణలు: కాంగ్రెస్

మధిరటౌన్, జనవరి18(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు చేసిన ఆరోపణలు అర్థరహితమైనవని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే పనిలో ఉంటే ఆయన సతీమణి నందిని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేసే పనిలో ఉన్నారని తెలిపారు. ఆమె ఏ రోజు కూడా ఏ కార్యాలయానికి వెళ్లి ఏ అధికారిని ఈ పని చేయాలని చెప్పింది లేదని, ఉప ముఖ్యమంత్రి కుటుంబానికి కల్పించాల్సిన రక్షణనే పోలీస్ వారు ఆమెకు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు దుంపా వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్‌లు చిట్టిబాబు, హరిబాబు, కర్నాటి రామారావు నాయకులు నిడమానూరు వంశీ, దారా బాలరాజు, పాటిబండ్ల సత్యంబాబు, అద్దంకి రవి, జహంగీర్ ఆత్కూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'నవోదయ' ప్రవేశ పరీక్ష

మధిర, జనవరి 18(ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష శనివారం మధిరలో ప్రశాంతంగా జరిగింది. టీవీఎం హైస్కూల్‌లో జరిగిన ఈపరీక్షకు 80శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 155మంది విద్యార్థులకు గాను 124మంది పరీక్షకు హాజరయ్యారు. బ్లాక్ లెవల్ అబ్జర్వర్, ఎంఈవో వై ప్రభాకర్ తెలిపారు. చీఫ్ ఇన్విజిలేటర్‌గా మేడేపల్లి శ్రీనివాసరావు, అబ్జర్వర్‌గా పాల్వంచ పాఠశాలకు చెందిన జ్యోతి పరీక్షలను పర్యవేక్షించారు.



నవోదయ పరీక్ష ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను అందజేస్తున్న చీఫ్, అబ్జర్వర్లు



విద్యార్థులను తనిఖీ చేస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి పట్టణంలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు 54మంది గైర్హాజరైనట్లు ఎంఈవో నక్కా రాజేశ్వరరావు తెలిపారు. 416 మందికి గానూ 362మంది హాజరయ్యారనితెలిపారు.

జమలాపురం శ్రీవారికి సర్వాంగాభిషేకం



విరాళం అందిస్తున్న దాత పవన్, పూజ దంపతులు

ఎర్రుపాలెం, జనవరి18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి సర్వాంగాభిషేకం నిర్వహించి ముత్యాలకవచ అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యాన్నదాన పథకానికి శనివారం రూ2లక్షల నగదును ఏపీలోని ఎన్టీఆర్‌జిల్లా ఉంగుటూరు మం డలం మానికొండ గ్రామానికి చెందిన శ్రీసూర్‌రెడ్డి పవన్, పూజ దంపతులు విరాళంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్‌శర్మకు అందించారు. ఈకార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, కృష్ణప్రసాద్, ఎల్వీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

» సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు

బోనకల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): గ్రామసభల నిర్వహణ ద్వారా ప్రజల సమక్షంలో సంక్షేమ పథకాలకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావులు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా, మండల నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, గుగులోతు పంతు, కిలారు సురేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, బందం శ్రీనివాసరావు, ఏసుపోగు బాబు తదితరులున్నారు.

దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత



వీల్‌చైర్ అందజేస్తున్న అన్నపూర్ణ

పెనుబల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): గిరిజన పట్టభద్రుడు ఇంటి నుంచి కదల్లేని పరిస్థితిలో ఉండగా పింఛన్ కూడా అందడం లేదని 'పింఛన్ బాచ్చన్... ఆసరా కోసం గిరిజన దివ్యాంగుడు వేడుకోలు' అనే శీర్షికన గత ఏడాది డిసెంబరు 30న 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన జోనెబోయిన ట్రస్టు నిర్వాహకురాలు, దివ్యాంగురాలైన జోనెబోయిన అన్నపూర్ణ రూ.పది వేల విలువైన వీల్‌చైర్‌ను శనివారం గుగులోతు భద్రు భార్య కృష్ణవేణికి అందజేశారు. వీల్‌చైర్‌ను వితరణ చేసిన అన్నపూర్ణకు భద్రు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.